నవంబర్ 2010 సంచిక 3 సంపుటి 6

# శ్రీ రామ చంద్ర మిషన్®

India ECHOES
ONE WORLD ONE HUMANITY
For Private Circulation Only



"ధ్యానం చెయ్యండి, క్రమక్రమంగా అన్నీ తొలగించుకోండి. అప్పుడు మీరే ఈ విధంగా మిమ్మల్ని మీరు తెలుసుకుంటారు: దశనియమాల కనుగుణంగా గనుక, నిత్యం నేను నా సాధన పరిపూర్ణంగా చేసుకుంటే, ఏ స్వభావంతోనైతే నేను పుట్టానో ఆ స్థితి నుండి, ఎటువంటి స్వభావమూ లేని ఒక ఆత్మగా నన్ను నేను తెలుసుకోగలుగుతాను."

అక్టోబర్ 9, 2010న చెన్నై, ఇండియాలో, మిషన్ కార్యనిర్వాహకులకు నిర్వహించిన, సెమినార్ ఫర్ క్యారక్టర్ డెవలప్‌మెంట్‌లో యిచ్చిన సందేశం.

సెప్టెంబర్ ఇరవై ఒకటిన జరిగిన, ఉత్తర అమెరికా దేశస్థుల సమావేశాల ముగింపు తరువాత, మాస్టర్, "గాయత్రి"లో కొన్నాళ్ళు, ఆశ్రమంలో కొన్నాళ్ళు ఉండేవారు. వారంలో ఐదు రోజులు "గాయత్రి"లో ఉండి, వారాంతాలలో ఆశ్రమానికి వచ్చేవారు. "గాయత్రి"లో అప్పుడప్పుడూ సత్సంగ్ నిర్వహించే వారు.

ఒకరోజు కాఫీ త్రాగుతూ, డాక్టర్‌కు పేషంట్‌కు మధ్య ఉండే సంబంధాన్ని గురించి మాట్లాడుతూ, "విశ్వాసం లేనప్పుడే భయం వేస్తుంది" అని అన్నారు.

సెప్టెంబర్ తొమ్మిది నుండి ఇరవై మూడు వరకు, మాస్టర్ రెండు వారాలు పూర్తిగా ఆశ్రమంలోనే ఉన్నారు.

సెప్టెంబర్ పదహారున మాస్టర్ పాండిచ్చేరికి ఒకరోజు కార్యక్రమానికి వెళ్ళారు. పాండిచ్చేరి, కడలూర్, విల్లుపురం, నైవేలి సెంటర్ల నుండి దాదాపు అరవై మంది అభ్యాసీలు మరియు ఇరవై మంది పిల్లలు వచ్చారు. వారందరూ "హోటల్ ద్యూన్ ఎకో రిసార్ట్" వద్ద మాస్టర్‌కు ఘనస్వాగతం పలికారు. సత్సంగ్ నిర్వహణ, ఆహారం మరియు వసతి ఏర్పాట్లు పుదుచ్చేరిలోని జవాహర్ నవోదయ స్కూలులో ఏర్పాటు చేయడం జరిగింది. సాయంత్రం స్కూలు విద్యార్థులు మాస్టర్‌కు స్వాగతం పలికి, భజనలు పాడారు. తరువాత మాస్టర్ సత్సంగ్ నిర్వహించారు.

పదిహేడవ తారీఖు ఉదయం మాస్టర్ సత్సంగ్ నిర్వహించారు. అనంతరం సో॥ అజయ్‌భట్టర్‌గారు ఉపన్యసించారు. సో. విర్జియా చక్కటి కథక్ నృత్యాన్ని అభినయించారు. స్కూల్ స్టాఫ్ దాదాపు పదిమంది ధ్యానం ప్రారంభించడానికి సుముఖత వ్యక్తం చేసారు. మాస్టర్‌గారు తన సమయాన్ని విశ్రాంతి తీసుకుంటూ, తనతో వచ్చిన కొద్దిమందితో మాట్లాడుతూ గడిపారు. అక్కడినుండి సాయంత్రం నాలుగు నలభై అయిదుకు చెన్నై బయలుదేరారు. మాస్టర్‌తో దగ్గరగా గడపడం అక్కడి అభ్యాసీలకు ఇది ఒక ఊహించని, ఆశ్చర్యకరమైన అనుభూతి.



మాస్టర్ ఒమేగా స్కూలును కొన్నిసార్లు సందర్శించేవారు. ఒకసారి హాస్టల్ విద్యార్థులతో కలిసి డిన్నర్ చేసారు. ఇంకోసారి క్రికెట్ మ్యాచ్ చూడటానికి వెళ్ళారు. కొందరు విద్యార్థులు పాడిన పాటలు విని, స్కూలులో ఇంకా ఎక్కువ సంగీతం ఉండాలని తాను ఆశిస్తున్నట్లు మాస్టర్ అన్నారు. విద్యార్థుల జ్ఞానం కంటే కూడా వివేకాన్ని ఎక్కువగా సంపాదించాలనీ, స్కూలు, హార్వర్డ్ స్కూలు వలె కాక ఆధ్యాత్మికతతో నిండి ఉండాలని మాస్టర్ అన్నారు.





శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్





మాస్టర్ దాదాపు రెండు నెలలు చెన్నైలో ఉండడం వలన చెన్నై అభ్యాసీలు వారిని తరచూ కలుసుకోగలగడంతో ఎంతో సంతోషించారు. ఆ సమయంలో మాస్టర్ కాటేజ్‌లోకి వెళ్ళేందుకు అనుమతి ఉండడంతో, స్థానిక అభ్యాసీలు మాస్టర్‌ని తరచూ దర్శించుకోగలిగారు. అప్పుడప్పుడూ సాయంత్రాలు మాస్టర్ నిర్వహించే సత్సంగాలలో పాల్గొనేవారు.

ఆదివారం సత్సంగాలు అందరి హృదయాలలోనూ ఆనందాన్ని నింపేవి. మాస్టర్‌ని ప్రతి ఆదివారం సత్సంగ్‌లో చూడటానికి వారం అంతా ఎదురుచూడడం ఒక చక్కని అనుభూతి. హుబ్లీ, దుండిగల్, ఇంకా ఇతర సెంటర్ల నుండి అభ్యాసీలు వచ్చి మాస్టర్ ప్రేమను అనుభూతి చెందేవారు.

దివ్యప్రేమికులు రాధాకృష్ణుల పాలరాతి విగ్రహాలను మాస్టర్ తమ కాటేజ్‌లో ఏర్పాటుచేశారు. పూజ, శ్రద్ధ, అర్చన ప్రతిమలు మెడిటేషన్ హాలు ప్రవేశద్వారానికి ఇరువైపులా ఏర్పాటుచేశారు. గంగ విగ్రహాన్ని మెడిటేషన్ హాలుకు ఎదురుగా, రోడ్డుకు ఆవలివైపు ఏర్పాటు చేయవలసి ఉంది.

**"క్యారెక్టర్ డెవలప్‌మెంట్"** అనే అంశంపై బాబూజీ మెమోరియల్ ఆశ్రమంలో అక్టోబర్ తొమ్మిది నుండి పన్నెండో తేదీ వరకు సెమినార్ జరిగింది. భారతదేశంలోని మిషన్ కార్యనిర్వాహకులకు, అనగా వర్కింగ్ కమిటీ మెంబర్లు, జోన్ ఇన్‌ఛార్జ్‌లు, వివిధ కేంద్రాల సెంటర్ ఇన్‌ఛార్జ్‌లు, ఇతర కార్యనిర్వాహకులు దాదాపు వందమంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మిషన్ కార్యనిర్వాహకులందరూ ఇతరులలో మార్పును తీసుకువచ్చే ముందు తమను తాము మార్చుకోవాల్సిన అవసరాన్ని మాస్టర్ పునరుద్ఘాటించారు. తొమ్మిదో తేది సాయంత్రం కార్యక్రమం లో పాల్గొనే ప్రతినిధులు ఆశ్రమానికి చేరుకోగానే, మాస్టర్ వారితో డార్మిటరీ A లో డిన్నర్ చేయాలని అకస్మాత్తుగా నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమం పట్ల మాస్టర్ చాలా ఉత్సాహంగా ఉన్నారు," నేను ప్రతినిధుల మనసుల్లో కొంత గందరగోళం సృష్టించదలచుకున్నాను. ఎందుకంటే దానినుండే స్పష్టత వస్తుంది" అని మాస్టర్ అన్నారు.


వారి స్వాగతోపన్యాసంలో, వేదాలు, మహాభారతం, భగవద్గీత, రామాయణం వగైరాల పట్ల మన విశ్వాసాన్ని మాస్టర్‌గారు ప్రశ్నించారు. నైతికత, ప్రవర్తన వంటి విషయాల పట్ల వాటిలో గల వైరుధ్యాలను, అవి మనలో కలుగచేసే గందరగోళాన్ని వారు ఎత్తిచూపారు. మనందరము తిరిగి హృదయంతో ఆలోచన చేయాలి. ఇంకేమి అక్కర్లేదని వారన్నారు. తరువాత మాస్టర్‌తో వారి ఉపన్యాసం గురించి చర్చించినపుడు, అందులో చాలా విషయాలను వారు నిర్మూలించిన తీరు ప్రస్తావించగా, "ఆలోచించేవాడే ధైర్యం చేయగలడు, మనము ధైర్యంగా ఆలోచించగలగాలి" అన్నారు.

వక్తల ప్రజంటేషన్లు ప్రవర్తన గురించి వివిధ కోణాలలో ప్రస్తావించారు అందులో యోగపరమైన కోణాన్ని (సో॥ కె.యస్. బాలసుబ్రహ్మణ్యం), లాలాజీ మహరాజ్ బోధనలను (సో॥ సంతోష్ శ్రీనివాసన్), విద్యలో విలువలు (సో॥ యస్. భవానిశంకర్), వ్యాపారంలో ప్రవర్తన పాత్ర (సో॥ ప్రమోద్ సదర్జోషి), నైతికతలో దానిని ఆపాదించడం (సో॥ పి.ఆర్. కృష్ణ), వైఖరులలో (సో॥ కెప్టెన్ బి. చక్రపాణి), దశాదేశాల గురించి (సో॥ యస్. ప్రకాశ్) మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఇచ్చిన విషయాలపై పది గ్రూపులుగా ఏర్పడి చర్చించి, వాటిని ప్రజంట్ చేశారు.







శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

12వ తేదీ సో॥ అనురాధా భాటియా ముగింపు ఉపన్యాసం తరువాత, మాస్టర్ మాట్లాడుతూ, మన ప్రవర్తనను, వైఖరులను తప్పకుండా మార్చుకోవాల్సిన అంశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు.

- సాధారణవిషయాలోనూ, నడవడికలోనూ మనల్ని మనం మార్చుకోవాల్సిన అవసరం ఉంది.
- వ్యక్తిగతంగా బాధననుభవించకుండా ఆధ్యాత్మిక పురోగతిని సాధించలేము. అందుచేతనే మిషన్‌లో అభ్యాసీలకు సౌఖ్యాలు కలిగించబడవని బాబూజీ మహరాజ్ అనేవారు.
- నైతిక పతనం వల్లనే ఎయిడ్స్ లాంటి వ్యాధులు వచ్చాయి. పాశ్చాత్య దేశాలలో వాడే మాత్రల వల్లనే స్త్రీ-పురుషుల మధ్య నైతికత దిగజారిందన్నారు.
- ప్రవర్తనను నిర్మించుకోవడంలో మనం చేసే ప్రయత్నాలకు కోరికలు ప్రతిబంధకాలనే విషయాన్ని వక్కలు నొక్కి చెప్పవలసిందన్నారు. కోరికలు మన సంకల్పాన్ని నాశనం చేస్తాయి.
- ప్రపంచానికి ఏమీ చేయకుండా, ప్రపంచంలో ఉన్న వాటిని హరించడం కూడా అనైతికతే.
- మీకు అవసరానికి మించి ఒక్క రూపాయి ఎక్కువున్నా మీరు చెడిపోతారు. మన అభ్యాసీలు చాలామంది డబ్బుమీద ఉన్న వ్యామోహంతో సమస్యలలో పడి చాలా కోల్పోయారు.
- భారతదేశంలో శృంగార సంబంధ నైతికత పట్ల మాత్రమే కఠినంగా ఉంటారు. మిగతా విషయాలలోని అనైతికతను చూసీచూడనట్లుంటారు
- మిషన్‌కు ప్రిసెప్టర్లు ధమనుల వంటి వారు. వారు తమ బద్ధకాన్ని వదలి మాస్టర్‌పట్ల విశ్వాసంతో వారి పనిని వారు చేయాలి.

సో॥ రాజేష్ రాథోడ్ సెమినార్‌ను కో-ఆర్డినేట్ చేసారు. సో॥ సత్యనారాయణన్, ఆశ్రమ మేనేజర్ సెమినార్‌కు కావాల్సిన ఏర్పాట్లు పర్యవేక్షించారు. మాస్టర్ యిచ్చిన సందేశాత్మక ప్రసంగాలు, పరస్పర చర్చలు, ప్రతినిధులందరిలోనూ తమని తాము ఆత్మావలోకనం చేసుకునేలా చేసాయి.

మొత్తంగా ఈ సెమినార్ మనస్సు, హృదయాల కృషితో చేసినట్లుగా ఉంది. ఆద్యంతం మాస్టర్ పర్యవేక్షణలో జరిగింది. మాస్టర్ సెమినార్‌లోని ప్రతీ అంశాన్ని ఎంతో సునిశితంగా పరిశీలించారు.

**ఓషియానిక్, లాటిన్-అమెరికన్ సెమినార్** అక్టోబర్ 14-19 వరకు జరిగింది. మాస్టర్ ప్రారంభోపన్యాసమిచ్చారు. మనపాక్కం రావడం అంటే పుట్టింటికి వచ్చినట్లని, అది ఆధ్యాత్మిక పుట్టినిల్లు వంటిదని అన్నారు. "మనం ఇక్కడికి వచ్చేది పూర్తిగా మన హృదయాలను అభివృద్ధి చేసుకోడానికే, వాటిని పరిశుభ్రం చేయండి, ఎటువంటి మలినాలు లేకుండా శుద్ధి చేసుకోండి. మానవ హృదయం





ప్రేమ పరికరం, అది దయ, కరుణ, ఇతరుల పట్ల బాధ్యత, ఇతరులతో పంచుకోవడం, ఇతరులతో కలిసి జీవించడం వంటి మానవ లక్షణాలు ప్రేమ ద్వారానే కలుగుతాయి. ఈ రోజుల్లో మనుషుల్లో ఈ లక్షణాలు ఎక్కడా కనిపించడం లేదు" అని మాస్టర్ అన్నారు.

ఆరు రోజుల్లో, ఐదు రోజులు సత్సంగం నిర్వహించారు. కొన్ని వివాహాలు జరిపించారు. "భిన్నత్వంలో ఏకత్వం అనే అంశంపై సో॥పి.ఆర్.కృష్ణ మాట్లాడారు. "వారు మరియు నేను" అనే విషయంపై సో॥సంతోష్ కాంజి మాట్లాడారు.

సాయంత్రం మాస్టర్ అభ్యాసీలను కొంతమందిని తన కాటేజీలో కలిసి, వారితో మాట్లాడారు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాల యాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్‌ను నిర్వహించారు. దాదాపు 500 మంది అభ్యాసీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అందులో 100 మంది లాటిన్ అమెరికా నుండి, 15 మంది లారి యూనియన్ నుండి, మిగిలినవారు ఓషియానా నుండి వచ్చారు. మాస్టర్ అన్ని రోజులూ సత్సంగ్ నిర్వహించారు. ప్రారంభోపన్యాసం మరియు ముగింపు ఉపన్యాసం ఇచ్చారు.

## స్మృతి వలంటీర్ సమావేశం, మధ్యప్రదేశ్

మధ్యప్రదేశ్ జోన్‌కి చెందిన వివిధ సెంటర్లకు చెందిన స్మృతి వలంటీర్‌లు, జబల్‌పూర్ ఆశ్రమంలో ఆగష్టు 22, 2010 తేదీన సమావేశమయ్యారు. దాదాపు 45 మంది వలంటీర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. పెద్ద సెంటర్లైన ఇండోర్, భోపాల్, జబల్‌పూర్, ఉజ్జయిని నుండే కాక చిన్న సెంటర్లైన బాలఘాట్, తికంఘర్, జౌరా,సొహాగ్‌పూర్, గిరాస్‌పూర్, టయోండా, గంజ్‌బసోదా, ఇటార్సి, రేవా, నర్సులా గంజ్ వంటి సెంటర్ల నుండి కూడా అభ్యాసీలు హాజరయ్యారు. జోనల్ స్థాయిలో ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే మొదటిసారి కావడం వలన, ప్రతి ఒక్కరు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సో॥ రాజేష్ రావర్కర్ అభ్యాసీలకు స్వాగతం పలికారు. సో॥ వినోద్ ప్రారంభోపన్యాసం చేస్తూ "విస్పర్స్ ఫ్రం ది బ్రైటర్ వరల్డ్" లోని ఒక మెసేజ్ చదివి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రజంటేషన్‌ల తరువాత వి.బి.యస్.ఇ.కి. సంబంధించిన వివిధ అంశాలను చర్చించారు. ప్రతి సెంటర్, తమ సెంటర్‌లోని (కనీసం) ఒక స్కూల్‌ను ఎంచుకుని అందులో వి.బి.యస్.ఇ.ని అమలుపరచాలని నిర్ణయించారు. యువతకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారందరూ కలిసి ఉండడాన్ని, సోదర భావాన్ని, ప్రేమను అనుభూతి చెందారు.

## క్రొత్త నియామకం

సో॥ యు.పి. ధావన్‌గారిని క్రెస్ట్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా నియమించారు. ఇది 1-11-2011 నుండి అమలులోకి వస్తుంది.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

## గతంలోకి...

బాబూజీ మే, జూన్,1976 మధ్య యూరోపు యాత్రకు వెళ్ళినప్పుడు మాస్టర్ కూడా తోడుగా వెళ్ళారు. ఈ యాత్రలో వాళ్ళు డెన్మార్క్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ దేశాలను కూడా సందర్శించారు. ఈ యాత్రకు సంబంధించిన వివరాలన్నీ మొదట "సహజ్ మార్గ్ ఇన్ యూరోప్" అనే పుస్తకంలో ప్రచురితమయ్యాయి. ఆ తరువాత "యాత్ర" సంపుటి-1 అనే పుస్తకంగా వెలువడింది.

మాస్టర్ ఆ పుస్తకంలో వ్రాసిన అంశాలు, వారికీ వారి ప్రియతమ బాబూజీకి మధ్య ఉన్న అనుబంధం, ఆయన తన గురుదేవులను ఎటువంటి ప్రేమతో చూసుకునే వారన్నది, నిర్విరామంగా మిషన్ వ్యవహారాలు నిర్వర్తించుకుంటూ, రోజుకు 15 సిట్టింగులిస్తూ, ఇవి గాక గురు-శిష్యుల మధ్య ఉన్నతస్థాయిలో జరిగే ఆధ్యాత్మిక సంభాషణలు, ఇవన్నీ వెల్లడవడం గమనిస్తాం.

**ఈ ప్రయాణంలో బాబూజీ మహారాజ్ పలికిన కొన్ని ఆణిముత్యాలు:**

"వేదాంతం ఆలోచించే విధానం. యోగా చేసే విధానం. సాక్షాత్కారం చేసింది నిర్మూలించుకునే విధానం."

ప్రశ్న: మీ సందేశం ఏమిటి?

బాబూజీ: అంతటా ప్రశాంతంగా ఉండటం, దానికి విరుద్ధమైనదేదీ ఆలోచనలో అస్సలుండకపోవటం.

ప్రశ్న: జీవితం అంటే ఏమిటి?

బాబూజీ: జీవితంలో జీవం ఉండటమే నిజమైన జీవితం.

బాబూజీ సర్మద్ అనే సూఫీ కవి వ్రాసిన నాలుగు పాదాల కవితను ఉటంకిస్తూ ఇలా అన్నారు:

"ప్రేమ యొక్క వేదన ఒక సీతాకోకచిలుకలాంటిది

గాలికి అటూ-ఇటూ కొట్టుకుంటూ ఏ ప్రయోజనం లేకుండా అటు-ఇటూ కొట్టుకుంటూ ఉంటుంది.

కాని చెమ్మెట మాత్రం తనను తాను అగ్నిలో ఆహుతి చేసేసుకుంటుంది."

ఇంకా దీన్ని కొనసాగిస్తూ ఇలా అన్నారు: "మన ప్రేమ ఆ విధంగా ఉండాలి. భగవంతుడిని మన హృదయాల్లోకి తీసుకురావాలంటే కొన్ని వేల సంవత్సరాలు పడుతుంది. అప్పుడు కూడా కొందరే సాధించగలుగుతున్నారు. చనిపోకముందే చనిపోవడమే ఏకైక మార్గం."

"నరకం పాపాత్ముల కోసం ఉంది, స్వర్గం మూర్ఖుల కోసం ఉంది, బ్రైటర్ వరల్డ్ విముక్తాత్మల కోసం ఉంది. ఇది నేను కనుగొన్నది."



## మనపాక్కం సందర్శించిన జపాన్ దేశస్థులు

**ఆసక్తికరమైన ముఖాముఖి**



సెప్టెంబర్ 9వ తేదీన జపాన్ యోగా అసోసియేషన్‌కు సంబంధించిన యాభై మంది సభ్యులు, తమ అధ్యక్షుడైన సెన్సై టహారా హాడో, ఉపాధ్యక్షురాలైన ఒగియామా కిమికో తో సహా బాబూజీ మెమోరియల్ ఆశ్రమం, చెన్నై, సందర్శించి రెండు గంటల సేపు గడిపారు. ఆశ్రమ మేనేజర్ సోదరులు సత్యనారాయణన్, ఆశ్రమం అంతా అందరికీ చూపించారు, ఆ తరువాత "డి" బ్లాక్‌లోని సమావేశ గదికి తీసుకువెళ్ళి అక్కడ అందరికీ జపాన్‌లో ఉన్న ప్రిఫెక్టుల చిరునామాలు, సత్సంగ్ జరిగే ప్రదేశాల వివరాలు గల మన మిషన్ యొక్క కరపత్రాలను అందించారు.

సమాచారాన్ని అందజేయటానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, ఇంటర్నెట్ ద్వారా జపాన్‌లో నగోయాలో ఉన్న ప్రిఫెక్టులను, కార్యనిర్వాహకులతో అనుసంధానం కలుగజేసి మాట్లాడించారు. మొట్టమొదటిగా సోదరి నిత్యా శ్రీరామ్ అక్కడున్న వారి నుద్దేశించి జపనీస్ భాషలో సహజ మార్గం గురించి మాట్లాడారు. జపాన్ దేశానికి ఇన్‌ఛార్జి అయిన సోదరుడు శ్రీ రామ్ జపనీస్ భాషలో పరిచయం చేసుకున్నారు. ఆ తరువాత సోదరి ఏరినా నకామురా, సోదరుడు కాణే, సోదరి క్లారిస్సా బెగ్ సంస్థ గురించి, పద్ధతి గురించి మాట్లాడారు. జపనీస్ భాషలో వీరందించిన సమాచారాన్ని అందరూ హర్షధ్వానాలతో సందర్శకులందరూ అందుకున్నారు. వచ్చిన యోగా-ప్రశిక్షకులందరిలో ఇద్దరు-ముగ్గురు తప్ప అందరూ ఆడువారే ప్రశిక్షకులు.

ఆ తరువాత సోదరులు దుర్రె ప్రసంగించగా, జపాన్‌లో ఉన్న భారతీయుడైన సోదరులు మార్కస్ అనువాదం చేసారు. అతను ఆ గ్రూపులో ఒక నిర్వాహకుడు కూడా. ఎనభైల్లో ఉన్న సెన్సై అంతటినీ కూడా చాలా అభినందించారు. చాలా సంవత్సరాల క్రితం తాను ఈ ఆశ్రమానికి కుటీరాలుగా ఉన్న సమయంలో సందర్శించానని చెప్పారు.

సందర్శకులను జపానులో ఈ మిషన్ సేవలను ఉచితంగా అందుకోవచ్చని చెప్పి వారిని స్వాగతించారు. వారికి అల్పాహారం, టీ యిచ్చి వారిని ఆ తరువాత సాయంకాలం 6.30 గంటలకు జపాన్‌కు తిరుగు ప్రయాణానికి విమానాశ్రయానికి పంపించి వీడ్కోలు పలికారు.



శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

# తమిళనాడు సౌత్ జోన్ - పునరుత్తేజం

తమిళనాడులోని కన్యాకుమారి, తిరునల్వేలి జిల్లాల్లో మిషన్ కేంద్రాలను సందర్శించడానికి సో॥ ఎ.పి. దురై, 2010, 3-6 సెప్టెంబర్ తేదీలలో పర్యటించారు. అక్కడి అభ్యాసీలలో నూతనోత్తేజాన్ని నింపడమే ఉద్దేశముగా జరిపిన పర్యటన. వడకంగులమ్, నంగునెరి, కొట్టారం కేంద్రాలలో గల కొద్దిమంది అభ్యాసీలు, క్రొత్తగా ఏర్పడిన పనగుడి, తోవలై, రాధాపురం, చిదంబరపురం, కొలియాంగులం, మనుర్ మరియు కరైయిరుపు కేంద్రాల యందు పర్యటన కేంద్రీకృతమైనది. మిషన్ అభివృద్ధికై గల అవకాశాల గురించి అక్కడి అభ్యాసీలతో చర్చించారు. కొన్ని ఓపెన్ హౌస్‌లు నిర్వహించారు. మాస్టర్ ఆధ్యాత్మిక కార్యాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి, అభ్యాసీలు తమ వంతు బాధ్యతగా, సహజమార్గ పట్ల ఆసక్తి ఉన్న వారిని మిషన్‌లోకి తీసుకురావడం దురైగారు గమనించారు.

సెప్టెంబర్ మూడవతేది దురైగారు కన్యాకుమారి, కొత్తారం, నాగర్‌కోయిల్ సబ్ సెంటర్‌లలో ఓపెన్‌హౌస్ కార్యక్రమాలు నిర్వహించి అక్కడి అభ్యాసీలతో చర్చలలో పాల్గొన్నారు. ఆ తరువాత వారు నాగర్ కోయిల్‌లో మెడిటేషన్ హాలును దర్శించారు. మాస్టర్‌లో ఐక్యమవ్వడం అనే అంశం మీద అక్కడి అభ్యాసీలు మాట్లాడారు. అక్కడనుండి వారు నాగర్‌కోయిల్‌కు పది కి.మీ. దూరంలోగల తొవలై అనే ప్రాంతంలో ఒకరి ఇంట్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. అక్కడి ప్రిసెప్టర్లు చూపించిన కంప్యూటర్ ప్రజంటేషన్‌లను చూసి అభ్యాసీలు మంత్రముగ్ధులైనారు.

నాల్గవ తేదీన నంగునూర్ సెంటర్ వారు ఒక ఇంట్లో అభ్యాసీలను ఆహ్వానించారు. అలాగే రాధాపురం ప్రాంతంలోకూడా. తరువాత కొలియను కులంలోని ఒక ఇంట్లో వారి ఇరుగు పొరుగువారు వచ్చి సో॥ దురైగారి సంభాషణ విని, వారు కూడా ధ్యానం చేయడానికి సుముఖత వ్యక్తం చేసారు. అక్కడినుండి సో॥ దురై రాత్రికి వడకంగులంకు వచ్చి సత్సంగ్ నిర్వహించారు. సాధన విషయంలో అభ్యాసీల సందేహాలను నివృత్తి చేసారు.

ఐదవ తేది, వడకంగులం సెంటర్లో ఒక రోజు కార్యక్రమం జరిగింది. తిరునల్వేలి, నాగర్‌కోయిల్, కొట్టారం సెంటర్‌లనుండి దాదాపు యాభై మంది అభ్యాసీలు హాజరయ్యారు. సత్సంగ్ తరువాత కొందరు అభ్యాసీలు మాట్లాడారు. ప్రిసెప్టర్ల ద్వారా సందేహాల నివృత్తి, గ్రూప్ డిస్కషన్‌లు, మాస్టర్‌గారి డి.వి.డి.లు చూపడం, వారి బోధనల గురించి కంప్యూటర్ ప్రజంటేషన్‌లు చూపడం జరిగింది. తరువాత దాదాపు ఇరవై ఐదు మందికి ఓపెన్‌హౌస్ నిర్వహించడం జరిగింది. అందులో పన్నెండు మంది పరిచయాత్మక సిట్టింగ్‌లు తీసుకోడానికి సంసిద్ధత వ్యక్తం చేసారు.

ఆరవ తేదీన తిరునల్వేలి ఆశ్రమాన్ని సందర్శించిన తరువాత, మనూర్, కుదియిరుప్పు గ్రామాలలో కొన్ని ఇళ్ళల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించారు.

సో॥ దురై తన పర్యటనలో గమనించిన విషయాలు:

- ✍ మాస్టర్‌గారు వేసిన విత్తనం పంట పండి కోతకు సిద్ధంగా ఉంది, మనకు కోతకు పనివారు కావాలి, ప్రత్యేకించి ప్రిసెప్టర్లు, తమ సెంటర్ల నుండి బయటకు వెళ్ళి, క్రొత్త సెంటర్లను తయారుచేసి, అవి వాటంతటవి నిలదొక్కుకునే వరకు అక్కడ పనిచేయాలి.
- ✍ క్రొత్తగావి ిషన్‌లోచేరినఅ భ్యాసీలువ ్యక్తిగతసి ట్టింగ్‌లువారానికిఒ కసారి తీసుకోవాలి.
- ✍ క్రొత్త అభ్యాసీలకు సాధన పద్ధతి పట్ల సరైన అవగాహన కలిగించడంలో ప్రిసెప్టర్‌లు సహాయపడాలి.
- ✍ ఓపెన్ హౌస్‌లు, ఇళ్ళల్లో జరిగే సామూహిక కార్యక్రమాలు అభ్యాసీలలోనూ, ప్రిసెప్టర్‌లలోనూ, సోదర భావాన్ని పెంపొందించడానికి సహాయపడతాయి. అటువంటి సందర్భాలలో గొప్ప ఉత్సాహము, మాస్టర్ సాన్నిధ్యాన్ని మనము ఏ పనిలో ఉన్నా అనుభూతి చెందుతాము.

ఈ పర్యటన తరువాత సో॥ టి.వి. విశ్వనాధరావు గారు, తమిళనాడు సౌత్‌జోన్ ఇన్‌ఛార్జ్, విరుధ్‌నగర్, ట్యుటికోరన్, తిరునల్వేలి జిల్లాలలోని వివిధ సెంటర్లను సెప్టెంబర్ పది నుండి పన్నెండో తేది వరకు సందర్శించారు.

పదో తేదీన చిన్నవల్లికులం ఆశ్రమంలో సత్సంగం నిర్వహించారు. విరుద్ధనగర్, అరుపుకొట్టై, కరియపట్టి సెంటర్లనుండి దాదాపు యాభైమంది అభ్యాసీలు పాల్గొన్నారు. మధ్యాహ్నం వరకు వారు అభ్యాసీలతో మాట్లాడారు.

తరువాత కోవిల్ పట్టైలో దాదాపు ఇరవై మంది అభ్యాసీలు సత్సంగ్‌లో పాల్గొన్నారు. ఆ తరువాత సాధనలో వారికి గల సందేహాలకు సమాధానం ఇవ్వడం జరిగింది.

పదకొండవ తేది ఉదయం వారు అరుప్పుకొట్టై సబ్ సెంటర్ సందర్శించారు. అక్కడ సత్సంగం నిర్వహించారు. సత్సంగానికి హాజరైన ఇరవై మంది అభ్యాసీలతో చర్చలు జరిపారు. ఆరోజు సాయంత్రం శ్రీవిల్లుపురంలో సత్సంగ్ నిర్వహించారు. ఇందులో నలభై మంది అభ్యాసీలు పాల్గొన్నారు. తదనంతరం సాధనలో వారి సందేహాలను నివృత్తి చేసారు. ఆ ప్రాంతంలో ఆశ్రమం కొరకు స్థలం కొనడానికి అందరూ ఉత్సుకత చూపించారు.

సెప్టెంబర్ పన్నెండో తేదీన, రాజపాలయం సెంటర్లో, ఆయన సత్సంగ్ నిర్వహించారు. దాదాపు డెబ్బై మంది అభ్యాసీలు హాజరయ్యారు. ఆ తరువాత సాధన మరియు ప్రవర్తన అంశాలపై సగం రోజు కార్యక్రమం జరిగింది.

మధ్యాహ్నం వారు తిరునల్వేలి జిల్లాలోని టెంకాశీ చేరుకున్నారు. సాయంత్రం పులియంగుడి, కడయనల్లూర్ సబ్ సెంటర్ల నుండి వచ్చిన అభ్యాసీలకు సత్సంగ్ నిర్వహించారు. అభ్యాసీలు సహజ మార్గ పట్ల వారి అవగాహనను, సాధన వలన వారిలో కలిగిన పరివర్తనలను తెలియచేసారు.


వడకంగులం


నంగునేరి

చర్చల అనంతరం సో॥ టి.వి. విశ్వనాథరావుగారు పులియంగుడి సబ్‌సెంటర్ కు వెళ్ళారు. అక్కడ సహజ మార్గ సాధన చేస్తున్న వారు దాదాపు ముప్పై ఐదు మంది వరకు ఉన్నారు. అక్కడి నుండి వారు రాత్రికి తిరుప్పూర్ చేరుకున్నారు.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్



## జబల్‌పూర్‌లో జోనల్ ప్రిఫెక్టుల సమావేశం (మ.ప్ర.)

ఆగష్టు 21, 22, 2010

క్రొత్తగా విడుదలైన ప్రిఫెక్టుల డి.వి.డి. ప్రదర్శనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సో॥ సచిన్ సిన్హా, మ.ప్ర.లో గల ఆశ్రమాలు, అభ్యాసీల వివరాలతో గల ఒక మ్యాప్‌ను ప్రదర్శించారు. సో॥ డా॥ యస్.వి.దేశ్‌పాండే ఒక చక్కటి పరిశోధనాత్మకమైన ఉపన్యాసం ఇచ్చారు. అందులో ప్రిఫెక్టుల పనిలో ఏ విధంగా ముందు సామర్థ్యాన్ని ఇస్తారో, వాటిని ఏ విధంగా కార్యరూపం కావించి, మరింతగా ఆ సామర్థ్యాన్ని మెరుగు పరుచుకుంటామో వివరించారు. ఇది సాధారణశిక్షణా విధానానికి ఏ విధంగా వైవిధ్యమైనదో వివరించారు. ఇదే సహజ మార్గంలోని ప్రత్యేకత. దశ నియమాల నుండి కొన్నింటిని తీసుకుని చర్చించారు.

కొద్దిమంది ప్రిఫెక్టులు తమ అనుభవాలను ఇతరులతో పంచుకున్నారు. తరువాత ప్రశ్న–జవాబు కార్యక్రమం, అనంతరం ఒక ఆట ఆడిన తరువాత డి.వి.డి. చూసారు.

రెండవ రోజు కూడా మరల డి.వి.డి. ప్రదర్శన జరిగింది. ఆ జోన్‌లో పనిచేస్తున్న ప్రిఫెక్టుల గణాంకాలు ఒకరితో ఒకరు పంచుకున్నారు. తరువాత, జోనల్ ఎస్సే కో–ఆర్డినేటర్, సో॥ నవీన్ మిశ్రా తన అనుభవాలను, రిపోర్టును వివరించారు.

భోజన విరామం తరువాత, "మిషన్ వెబ్ సైట్ మరియు ఈ–మెయిల్‌ల పరిచయం" అనేఅంశంపై సో॥ ఆనంద్ పరమార్‌గారు మాట్లాడారు. యాభై శాతం మందికి మిషన్ క్రొత్త వెబ్‌సైట్ గురించి తెలియదని ఈ కార్యక్రమంలో తెలిసింది. "మాస్టర్‌ను అంతర్లీనం చేసుకోవడం" అనే అంశంపై సో॥ సచిన్ సిన్హా ప్రసంగించారు. మ.ప్ర. 2011లో జరుగవలసిన కార్యక్రమాలపై, పది ఆచరణాత్మక సూత్రాలను జోన్ ఇన్‌ఛార్జ్ తెలియచేసారు.

మ.ప్ర. జోన్‌లోని కార్యక్రమాల నిర్వాహకుడైన సో॥ రాజేష్ రవర్కర్ వలంటీర్‌లు మరియు స్మృతి కో–ఆర్డినేటర్లతో జరిపిన సమావేశ విశేషాలను తెలిపారు. వచ్చే సం॥ చేయవలసిన కార్యక్రమాలకు అవసరమైన ప్రాథమిక కార్యక్రమాల వివరాలతో కూడిన క్యాలెండర్‌ను తయారుచేసినట్లు, దానిని అందరికి అందచేయనున్నట్లు తెలిపారు. జబల్‌పూర్ సెంటర్ ఇన్‌ఛార్జ్ సో॥ ఆనంద్ అందరికి తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన జబల్‌పూర్ అభ్యాసీలందరికి ప్రత్యేకించి అభినందనలు తెలిపారు. ఈ సమావేశానికి యాభై ఐదు మంది ప్రిఫెక్టులు, యాభై మంది వలంటీర్‌లు హాజరైనారు.

## సెంటర్ ఇన్‌ఛార్జ్ – ప్రిఫెక్టు ఇన్‌ఛార్జ్‌ల సమావేశం (తమిళనాడు నార్త్‌జోన్)

తమిళనాడు మరియు అండమాన్ – నికోబార్ ఐలాండ్ నుండి యాభై మంది ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి సెప్టెంబర్ పదకొండవ తేదీన మనపాక్కం ఆశ్రమం, చెన్నైలో హాజరైనారు.

సో॥ ఎ.పి. దురై (జా. సెక్రటరి), సో॥ యస్. ప్రకాశ్ (జో. ఇన్‌ఛార్జ్)ల స్వాగతోపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమైనది.

కార్యక్రమంలో పాల్గొనేవారిని ముందుగానే గ్రూపులుగా విభజించి, వారు మాట్లాడవలసిన అంశాలను ముందుగానే వారికి ఇవ్వడం జరిగింది. తదనుగుణంగా వారు తయారై వచ్చారు. వారికిచ్చిన అంశాలు "అభ్యాసీల ఆధ్యాత్మిక పురోగతికి చేయవలసిన కృషి", "సెంటర్‌ల అభివృద్ధి", "అభ్యాసీలలో ప్రవర్తనలో మార్పులు", "విలువల ఆధారిత విద్య ద్వారా యువతకి ప్రాధాన్యతనివ్వడం" వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. ఈ చర్చలో వెలువడిన ముఖ్య అభిప్రాయాలు, – మిషన్ పుస్తకాలు చదవడం యొక్క ప్రాధాన్యత, వలంటరీ వర్కు ద్వారా సేవలందించడం, ఇతరుల కొరకు ప్రార్థించడం, మంచి వాతావరణాన్ని సృష్టించుకోవడం, అభ్యాసీలను మాస్టర్‌కు సరైన విధంగా పరిచయం చేయడం, క్రమశిక్షణ, ప్రేమతో సాధన చేయడం, నిరంతర స్మరణ, భావాలకు–అనుభూతులకు మధ్య తేడా తెలుసుకోవడం, నైతిక విలువలు, టీం వర్క్ మొదలైన అంశాలు ఉన్నాయి. నేర్చుకోవడానికి ఇది ఒక చక్కని అనుభవం, ఆలోచించి, ఆచరించాల్సిన అంశాలు ఎన్నో వ్యక్తమయ్యాయి.

వెల్లూర్ సెంటర్ హబ్–ఇన్‌ఛార్జ్, సో॥ లక్ష్మీనారాయణన్, వ్యక్తిగత సిట్టింగుల ప్రాముఖ్యత, ప్రిఫెక్టులు ఇతర సెంటర్లకు వెళ్ళి పనిచేయవలసిన ఆవశ్యకత గురించి మాట్లాడారు. ఎ.టి.పి. అన్ని సెంటర్లలోనూ అవసరమైన మార్పులు తీసుకువస్తుందని, హబ్ లెవెల్ గాదరింగ్స్ ఇందుకు ఉపకరిస్తున్నాయని, క్రొత్త సెంటర్లను తయారుచేయడంలో కూడా అవి ఉపయోగపడుతున్నాయని వారన్నారు.

స్మృతి, మెంబర్‌షిప్, పుస్తక ముద్రణ మరియు అకౌంట్స్ వంటి కీలక విభాగాలలో జరిగే కార్యక్రమాలకు సంబంధించిన కార్యక్రమాల గురించి ఇచ్చిన ప్రజంటేషన్ ద్వారా తమ సెంటర్లలో చేయవలసిన పని గురించి అందరిలోనూ అవగాహన కలిగింది.

సో॥ యస్. ప్రకాశ్, తన ముగింపు ఉపన్యాసంలో, పూర్వపు చర్చల ఆధారంగా తయారుచేసిన ఒక పది కార్యాచరణ సూత్రాలను ప్రజంట్ చేసారు. అందులోని ముఖ్యాంశాలు – ఇటువంటి ఎ.టి.పి. కార్యక్రమాలు అన్ని సెంటర్లలోనూ నిర్వహించాలని, ఓపెన్ హౌస్‌లు, హౌస్ గాదరింగ్స్, వెల్‌కమ్ డెస్క్‌ల నిర్వహణ, వ్యక్తిగత సాధన, సిట్టింగులపై దృష్టి కేంద్రీకరించడం, ప్రిఫెక్టులు వెళ్ళే ఇతర సెంటర్లు, ఆదివారం కార్యక్రమాలు, క్రొత్త సెంటర్ల అభివృద్ధి, యువత అభివృద్ధి, భండారాలలో పాల్గొనడం, మనపాక్కం సందర్శించడం, మరియు, మిషన్ పుస్తకాలపై సరైన అవగాహనను పెంచుకోవడం. కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ మాస్టర్‌ను కలిసినపుడు, "ఇక నుండి చక్కగా పని చేయండని" మాస్టర్ అందరికి చెప్పారు.




అలహాబాద్


రాంచి

## అభ్యాసీ శిక్షణా కార్యక్రమాలు

స్మృతి తయారుచేసిన అభ్యాసీ శిక్షణా కార్యక్రమాలు భారతదేశం అంతటా వివిధ సెంటర్లలో జరిగాయి. ఈ కార్యక్రమాలు తమకు సరైన అవగాహనను కలిగించాయని, సాధనను క్రమబద్ధీకరించుకోడానికి, అవసరమైన ఉత్సుకతను తీసుకొచ్చాయని అభ్యాసీలు తెలిపారు. సహజ మార్గ సాధనలోని అన్ని అంశాలను క్రమ పద్ధతిలో వివరించారు, సాధనలో కలిగే అనేక సందేహాలను తీర్చడం జరిగింది. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలలో, పరస్పర చర్చలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సాధనలోని మౌలిక సందేహాలను మాస్టర్‌గారి ఆడియో-వీడియోల ద్వారా నివృత్తి చేసుకున్నట్లు చాలామంది అభ్యాసీలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా డైరీ వ్రాయడం యొక్క ప్రాధాన్యతను, మిషన్ పుస్తకాలను ప్రతిరోజు చదవడం, ఆదివారం సత్సంగ్ ప్రాముఖ్యత వంటి విషయాలను సవివరంగా తెలుసుకున్నామన్నారు.

| సెంటర్ | తేదీ | పాల్గొన్న సెంటర్లు | నిర్వహించినవారు |
|---|---|---|---|
| సత్యమంగళం | ఆగష్టు 29 | సత్యమంగళం పులియంపట్టి, అన్నూర్ | సో॥ అశోకన్, అన్నా దొరై, కోయంబత్తూర్, ప్రొఫెసర్ సో॥ పళని కుమారన్ |
| కే జీ ఏ సెంటర్ | సెప్టెంబర్ 5 | ములబాగల్, కుప్పం (ఏ.పి.) | సో॥ పసా కాంత్, మైసూర్ నుండి సో॥ శ్రీధర్ |
| జంషెడ్‌పూర్ | సెప్టెంబర్ 18 | | సోదరి అనసూయా రామచంద్రన్ |
| ఉనాహెచ్‌పి | అక్టోబర్ 3 | ఉనా మరియు సమీప సెంటర్లైన బజౌరా(కులు), పారంపూర్ | జమ్మూ టి పి టీమ్ |
| ముంబై | ఆగష్టు 14 | | సో॥ మణి |
| నాందేడ్ | ఆగష్టు 22 | | డా॥ పరిహారి, చిఖాలి సెంటర్‌నుండి డా॥ చౌదరి |
| సేడాం, గుల్బర్గా | సెప్టెంబర్ 5 | | |
| రాయిచూర్, ఎస్. కర్ణాటక | సెప్టెంబర్ 12 | | సో॥ షహాలాద్ పక్నికర్ |
| గుల్బర్గా | సెప్టెంబర్ 19 | | సో॥ నిజలినప్ప మహేష్ దేష్మానే |
| కర్నూలు | ఆగష్టు 22 | | |
| అనంతపురం | ఆగష్టు 29 | | |
| నంద్యాల | సెప్టెంబర్ 12 | | |
| కడప | సెప్టెంబర్ 19 | | |
| హిందూపురం | అక్టోబర్ 10 | | సో॥స్మితీ చౌబే, నీరా వెర్మా ఇందు పాండే, సోదరులు అతులైన్ |
| రాంచీ | అక్టోబర్ 2 | | |
| విరుధ్‌నగర్ | సెప్టెంబర్ 26 | విరుధ్‌నగర్, శ్రీవిల్లిపుత్తూర్, శివకాశి, కోవిల్పట్టీ | సో॥ బాల సుబ్రమణ్యం |
| రాంచీ | సెప్టెంబర్ 26 | బీహార్, ఝార్ఖండ్ | సోదరి అనసూయా రామచంద్రన్ |


విరుధ్‌నగర్


అనంతపురం


సేడాం

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

## రీజనల్ సెమినార్: అలువా



అలువా జోనల్ ఆశ్రమంలో మూడు రోజుల సెమినార్ సెప్టెంబర్ 10-12, 2010 వరకు జరిగింది. స్మృతి తయారుచేసిన ప్రాథమిక శిక్షణా కార్యక్రమం సి.డి.ని కార్యక్రమ మొదటి భాగంలో ప్రదర్శించారు. భోజనానంతరం ప్రదర్శించిన సి.డి.పై చర్చ నిర్వహించారు. తిరుప్పూర్‌కు చెందిన సో॥ యస్. ప్రకాశ్ సెమినార్ ముఖ్యాంశాల గురించి మాట్లాడి, సత్సంగ్ నిర్వహించారు. తదనంతరం జరిగిన మాటలలో మాస్టర్ గారు కేరళ అభ్యాసీల పురోగతి పట్ల సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

పదకొండో తేది ఉదయం 6.30కి ప్రిఫెక్టుల కొరకు సత్సంగ్ నిర్వహించారు. తరువాత 9 గంటలకు సత్సంగ్ జరిగింది. సో॥ ప్రకాశ్ అద్భుతమైన ప్రజంటేషన్ ఇచ్చారు. అందులో మాస్టర్‌గారిని గమనించడం, వారిని అనుసరించడం, వారిలా తయారవ్వడం గురించి చక్కగా వివరించారు. డా॥ చి. సతీశన్ చక్కటి మలయాళ అనువాదం చేసారు. భోజనానంతరం అభ్యాసీలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. సో॥ కె.యు. మోహన్, జోన్-ఇన్‌ఛార్జ్, అక్కడి లోకల్ ప్రజలతో ఒక పబ్లిక్ మీటింగ్ నిర్వహించారు. పన్నెండో తేది ఉదయం 7.30కి జరిగిన సత్సంగ్ అనంతరం, సో॥ సుందరం, సో॥ ప్రకాశ్ ఇచ్చిన ముగింపు ఉపన్యాసంతో సెమినార్ ముగిసింది. అలువా సెంటర్ నుండి, చుట్టుప్రక్కల సబ్-సెంటర్ల నుండి దాదాపు 250 మంది అభ్యాసీలు హాజరయ్యారు.

## అలహాబాద్

ఆగష్టు పదిహేనవ తేదీన అలహాబాద్ సెంటర్ ఎ.టి.పి. కార్యక్రమాన్ని నిర్వహజంచింది. అలహాబాద్, ఝాన్సీల నుండి 35 మంది అభ్యాసీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సెంటర్ ఇన్‌ఛార్జ్ సో॥ త్రివేది స్వాగతోపన్యాసం ఇచ్చారు. సో॥ ఉమాశంకర్ (సెక్రటరి) శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోదరి, లలితాశర్మ ఇతర వలంటీర్ టీం తో కలిసి నిర్వహించారు. ప్రతి సెషన్‌లోను ప్రశ్నలు-సమాధానాలు జరిగాయి. ఇదే సెంటర్లో సెంప్టెంబర్ ఐదున మరొక ఎ.టి.పి. జరిగింది. ఇందులో అలహాబాద్, ఝాన్సీ, బాండా, ధరువాయి, బాంపుర్‌ల నుండి 36 మంది అభ్యాసీలు పాల్గొన్నారు.

## తిరుప్పూర్, తమిళనాడు (సౌ)



ఎన్.యస్.యస్. కార్యక్రమం క్రింద, తరుప్పూర్ డైమండ్ జూబ్లీ పార్కులో, సెప్టెంబర్ 25న, కె.యస్.సి. స్కూల్ విద్యార్థులు క్యాంప్ నిర్వహించారు. విద్యార్థులు ఆశ్రమ నిర్వహణ కార్యక్రమాన్ని ప్రతిరోజు చేసేవారు. మధ్యాహ్నం 2.30కి "క్రమశిక్షణ మరియు ప్రవర్తన" అంశంపై మాస్టర్‌గారి మాటలను వారితో పంచుకునేవారు.

అక్టోబర్ మూడవ తేదీ, ఆదివారం నాడు, తిరుప్పూర్, చెట్టిపాలయం యోగాశ్రమంలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. జోన్-ఇన్‌ఛార్జ్ సో॥ టి.వి. విశ్వనాథరావ్ స్వాగతోపన్యాసం ఇచ్చారు. 45 మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సెంటర్ ఇన్‌ఛార్జ్, సో॥ షణ్ముగం , సో॥ యస్.పి. ప్రకాశ్ సహజ మార్గ పద్ధతిని సవివరంగా వివరించారు. 22 మంది మిషన్‌లో చేరడానికి తమ సంసిద్ధతను తెలియచేసి, అదే రోజు పరిచయాత్మక సిట్టింగులు తీసుకున్నారు.

## రాయ్‌పూర్

"రాయ్‌పూర్ జవానుల దైనందిన జీవితంలో ధ్యానం" అనే అంశంపై సెప్టెంబర్ ఇరవై మూడున, సి.ఆర్.పి.ఎఫ్, బరడేరా క్యాంపులో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాయ్‌పూర్, సి.ఆర్.పి.ఎఫ్, డి.ఐ.జి.పి., సో॥ సందీప్ దత్తా ప్రారంభించారు.



మనస్సు యొక్క చంచలత్వాన్ని ఒక ఆసిలేటింగ్ బాల్‌తో ఉదహరించి, ఈ చంచలత్వాన్ని తగ్గించుకోవలసిన ఆవశ్యకతను సోదరి రజని దత్తా వివరించారు. జవానుల దైనందిన జీవిలో ధ్యానం పాత్ర గురించి సో॥ దీపక్ త్యాగి వివరించారు. ధ్యానం మనలను పరమాత్మతో అనుసంధానం చేయడానికి ఉపకరించడమే కాక, మన కుటుంబ, సమాజ బాధ్యతలను మరింత సులువుగా, సంతోషంగా, నిజమైన తృప్తితో చేసేందుకు సహాయపడుతుందని వివరించారు. జవానుల ప్రశ్నలకు సో॥ త్యాగి గారు సమాధానం ఇచ్చారు. స్ట్రెస్, స్ట్రెయిన్, తెలియని భయం, నిరాశావాదం, నిద్రలేమి వంటి విషయాలపై ఎక్కువగా ప్రశ్నలు అడిగారు. సో॥ త్యాగి ధ్యానం యొక్క శక్తిని, నిత్యం ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవడంలో దాని యొక్క ప్రాధాన్యతను వివరించారు.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

## వి.బి.యస్.ఇ. సెమినార్ మరియు వర్క్‌షాప్, అలువా, కరళ



కేరళ జోనల్ ఆశ్రమం, అలువాలో, ఐదు నుండి పదవ తరగతి చదివే విద్యార్థులకు వి.బి.యస్.ఇ. సెమినార్ జరిగింది. వివిధ పాఠశాలలకు చెందిన నలభై ఐదు మంది హాజరయ్యారు. కార్యక్రమాన్ని రాజశ్రీ స్కూల్ ప్రిన్సిపాల్, శ్రీమతి సుసాన్ జాన్ ప్రారంభించారు. విద్యార్థులకు పబ్లిక్ స్పీకింగ్ పోటీలు, క్విజ్ నిర్వహించారు. విద్యార్థుల కార్యక్రమం పట్ల ఉత్సాహంగా స్పందించారు. తల్లిదండ్రుల ఇచ్చిన ఫీడ్ బ్యాక్ కూడా ప్రోత్సహించేదిగా ఉంది. తమ స్కూల్‌లో టీచర్‌లకు ఒక వర్క్‌షాప్ నిర్వహించవలసిందిగా ప్రిన్సిపాల్ కోరారు. తదనుగుణంగా, సెప్టెంబర్ ఇరవై ఐదున, కదుంగల్లూర్, రాజశ్రీ యస్.యమ్.మయమ్. స్కూల్‌లో టీచర్‌లకు వర్క్‌షాప్ నిర్వహించడం జరిగింది. సో॥ ఎ. మాధవన్, సో॥ టి.పి. నారాయణన్, సో॥ ఎ. జయప్రకాశ్, సో॥ విజయకృష్ణన్‌లు కార్యక్రమంలో మాట్లాడారు.

## వి.బి.యస్.ఇ. సమాచారం - గుజరాత్

బరోడా సెంటర్‌కు చెందిన సో॥ విలాస్ భోడే వి.బి.యస్.ఇ. సౌత్ జోన్, గుజరాత్ ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. టీచర్‌లకు వి.బి.యస్.ఇ.ని పరిచయం చేయడం, వారికి తగిన శిక్షణనివ్వడం వంటి కార్యక్రమాలకు, గుజరాత్ అంతటా వలంటీర్‌లను తయారుచేస్తున్నారు. బరోడా, వాపి, భావనగర్, అహ్మదాబాద్, సూరత్, ఆనంద్, దమన్, నవ్ సారి, వల్సద్, భుజ్, జామ్ నగర్, రాజ్ కోట్‌లలో స్కూళ్ళకు వెళ్ళడం, మెటీరియల్ తయారుచేయడం వలంటీర్‌లకు శిక్షణనివ్వడం, దీనిని అభ్యాసీల అవగాహన కొరకు ప్రజెంట్ చేయడం.

కొన్ని స్కూళ్ళు వి.బి.యస్.ఇ. అమలుపరచడం ప్రారంభించాయి. స్మృతి తయారుచేసిన క్రొత్త సిలబస్ ఆధారంగా ఈ కార్యక్రమం తయారుచేయబడింది. కార్యక్రమం పట్ల అందరూ ఎంతో ఉత్సాహాన్ని కనబరిచారు. వలంటీర్లు ఉపయోగించిన బాడి-కట్-అవుట్, ఫ్లాష్ కార్డులు, పి.పి.టి.లు, షార్ట్ ఫిల్మ్, ఆటలు, (ఎంత గెలవగలిగితే అంత గెలవండి), గ్రూప్ డిస్కషన్ వంటి వాటి పట్ల టీచర్లు బాగా ఆకర్షితులయ్యారు.

ఇటువంటి కార్యక్రమాలను అభ్యాసీల మధ్య వైవిధ్యంగా నిర్వహించాలని, తద్వారా అభ్యాసీలలో "నవరత్నాలు" పెంపొందించాలని నిర్ణయించడమైనది.

గుజరాత్‌లోని రెండు జోన్లలో, పది వేరు వేరు సెంటర్లలోని పదమూడు స్కూళ్ళలో వి.బి.యస్.ఇ. ని పరిచయం చేయాలని నిర్ణయించారు. సిలబస్‌ను గుజరాతీలో అనువదించే పనిని సోదరి తారా చౌహాన్ తన అనువాద టీంతో కలిసి చేసారు.



## కనకపురా, దక్షిణకర్నాటక

లయన్స్ క్లబ్ సభ్యులైన సో॥ స్వామి, సో॥ వెంకటేష్‌లు కనకపురాలో వి.బి.యస్.ఇ. సెమినార్ నిర్వహించడానికి ముందుకొచ్చారు. సెప్టెంబర్ పదమూడవ తేదీన, లయన్స్ హైయర్ ప్రైమరి స్కూల్, హంసవాహిని హైయర్ ప్రైమరి స్కూల్‌లలోని టీచర్లకు సెమినార్ నిర్వహించడం జరిగింది. ఇందులో ముప్పై ఆరు మంది టీచర్లు పాల్గొన్నారు.

సోదరి మాధురి కార్యక్రమాన్ని ఐదు నిమిషాల ప్రార్థనతో ప్రారంభించారు. మిషన్ గురించి వారికి కొంత పరిచయం చేసి, "విలువలు అంటే ఏమిటి", "విలువల ఆవశ్యకత", "టీచర్లు మరియు తల్లిదండ్రుల పాత్ర", "పిల్లలకు సరైన వాతావరణం కల్పించడం" వంటి అంశాలు చర్చించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంతో ఉత్సాహాన్ని చూపించారు. తమ తరగతులలో వి.బి.యస్.ఇ.ని పాటించడానికి టీచర్లందరూ తమ నిబద్ధతను తెలిపారు.

కనకపురాలోని వి.బి.యస్.ఇ. టీం స్కూళ్ళన్నింటినీ ఒక క్రమంలో సందర్శించి, టీచర్లతో చర్చించి, వి.బి.యస్.ఇ.ని అనుసరించడంలో వారికి సహాయం చేస్తారు.

## రాంచి

"ఇతరులకు ఉపయోగపడని జ్ఞానం ద్వారా మనము ఏమీ పొందలేము. దాని వలన నిరాశావహం, నిస్పృహ కలుగుతాయి. విద్యార్థికి జీవన విలువలు, నడవడిక నేర్పించనంతవరకు, విద్య ఒక అర్థం లేని ఆచారం వంటిది. దేశంలోని విద్యా సంస్థలు, తమ విద్యార్థులలో దేశ నిర్మాణానికి అవసరమైన భౌతిక, మానసిక సామర్థ్యాన్ని అందించే విధంగా తయారవ్వాలి. మనం మన ప్రాచీన వారసత్వం పట్ల గర్వపడతాము. అలాగే మన భవిష్యత్ తరాలు కూడా గర్వపడేలా మనం జీవించాలి" డా॥ శ్రీమతి సరళా బిర్లా.

వ్యవస్థాపకురాలు, సరళాబిర్లా అందించిన విలువలను మెరుగుపరుస్తూ రాంచీలోని వి.బి.యస్.ఇ. వలంటీర్లు, క్రొత్త సిలబస్ ప్రాముఖ్యతను, సహేతుకంగా వివరించారు. నాలుగు గంటల పాటు జరిగిన ఈ కార్యక్రమాన్ని యాభై మంది టీచర్లు శ్రద్ధగా ఆలకించారు.

వారి పాఠ్యాంశాలతో పాటు, వి.బి.యస్.ఇ. ని తమ స్కూల్లో అనుసరించడానికి వారు స్మృతి వలంటీర్లతో కలిసి పని చేయడానికి సంసిద్ధత తెలిపారు.

వలంటీర్లు సునందా చౌహాన్, అనితా తివారి, శీతల్ చౌహాన్, అనురాధా చౌహాన్, సంగీతా సొమాని, మనోజ్ తివారి, డి. శ్యామ్ నారాయణ్, రమవతార్ సాహు, శోభా సాహు, అరుణ్ కుమార్ లాల్ ఈ కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

# ఉత్సాహవంతులైన విద్యార్థులు మరియు యువత




## అహ్మదాబాద్ సెమినార్

నిర్మా యూనివర్సిటీకి చెందిన కొందరు విద్యార్థులు, రోడ్డుపై ఉన్న శ్రీ రామ చంద్ర మిషన్ బోర్డుపై వ్రాసిన "ధ్యానం ద్వారా మనస్సును క్రమబద్ధీకరించుకోవడం" చూసి మిషన్ గురించి మరింతగా తెలుసుకోవాలనుకున్నారు. ఫలితంగా అదలజ్ ఆశ్రమంలో ఒక సెమినార్ ఏర్పాటు చేయబడింది. 2010 అక్టోబర్ రెండవ తేదీన ఒక 60 నిమిషాల సెమినార్ ఏర్పాటు చేసారు. ఇందులో పాల్గొన్న వారందరూ 19-23 సంవత్సరాల మధ్య వయస్సు వారు. దీనిని సెంటర్ ఇన్‌ఛార్జ్ సో॥ జిగ్నేష్ నిర్వహించారు. ఔత్సాహికులకు వారి వారి ఊర్లలోని సెంటర్ ఇన్‌ఛార్జ్‌ల వివరాలు తెలియచేసారు. సైన్ బోర్డు ద్వారా వారు మిషన్‌లోకి రావడం ఒక ఆసక్తికరమైన విషయం.

## సిద్ధిపేట, ఆంధ్రప్రదేశ్

2010 వ్యాసరచన పోటీలలో ఇచ్చిన ఆసక్తికరమైన అంశాలపై డా॥ వెంకట రమణ, ప్రిన్సిపాల్, గవర్నమెంట్ మహిళా కళాశాల, గజ్వేల్, ఆంధ్రప్రదేశ్, సిద్ధిపేట్ సెంటర్లో, డిగ్రీ విద్యార్థులకు "మనస్సును క్రమబద్ధీకరించుకోవడం" పై సెమినార్ నిర్వహించారు. 2010 అక్టోబర్ ఆరవ తేదీన 80 మంది వివిధ గ్రూప్‌లకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. "ధ్యానం ద్వారా మనస్సును క్రమబద్ధీకరించుకోవడం", "జీవితం ప్రారంభంలోనే గమ్యాన్ని నిర్దేశించు కోవాల్సిన ఆవశ్యకత" వంటి అంశాలపై ప్రిఫెక్టులు మాట్లాడారు.

## ఖనాపూర్, నార్త్ కర్నాటక

సెప్టెంబర్ తొమ్మిదో తేదీన "ప్రస్తుత పరిస్థితులలో ఉన్నత విద్యలో ఆధ్యాత్మిక సాధన-ఆవశ్యకత" అనే అంశంపై రాష్ట్ర స్థాయిలో సెమినార్ జరిగింది. దీనిని మరాఠా మండల్ వారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్, ఖనాపూర్, బెల్గాం జిల్లా వారు నిర్వహించారు. కాలేజి సావనీర్‌లో వేయడానికి శ్రీ రామ చంద్రా మిషన్ తరఫున ఒక వ్యాసాన్ని ఇవ్వాల్సిందిగా కోరారు. రాష్ట్రం అంతటి నుండి దాదాపు 150 మంది ఆహ్వానితులు మరియు విద్యార్థులు హాజరయ్యారు.

సో॥ రాజు కషంపర్కర్ మిషన్ తరఫున హాజరయ్యారు. ప్రస్తుత పరిస్థితులలో ఆధ్యాత్మిక ఆవశ్యకత గురించి, మానవ జీవిత అసలైన లక్ష్యం గురించి, యువత చేయవలసిన సాధన ప్రక్రియల గురించి వారు ప్రసంగించారు. సంస్థలో చేరడానికి ఆసక్తి చూపినవారికి మిషన్ కరపత్రాలను (పాంప్లెట్లు) ఇవ్వడం జరిగింది.

## అడ్వాన్స్‌డ్ యూత్ సెమినార్, బెంగళూరు

సెప్టెంబర్ 10 నుండి 12వ తేది వరకు అడ్వాన్స్‌డ్ యూత్ సెమినార్ కార్యక్రమం మూడు రోజులపాటు జరిగింది. సెమినార్ ముఖ్య అంశం "భవిష్యత్ మనదే". ఈ సెమినార్ ముఖ్యోద్దేశం తమ జోన్‌లోని యూత్‌కు సాధన పట్ల, దశ నియమాలు, మార్పును వ్యతిరేకించడం, లక్ష్యాన్ని అంగీకరించడం, ఇగోను జయించడం, నిస్వార్థ సేవ, భావి భారత పౌరులుగా వారి బాధ్యతలు పట్ల సరైన అవగాహన కలిగించడం. ఈ సెమినార్‌కు 20 నుండి 35 సంవత్సరాల వయస్సుగల వారు 31 మంది హాజరయ్యారు. వీరందరూ మూడు సంవత్సరాలుగా సహజ మార్గ సాధన చేస్తున్నారు.

సెమినార్‌లో చర్చించవలసిన అంశాలను ముందుగానే అక్కడి యువతతో చర్చించి నిర్ణయించారు. కో-ఆర్డినేటర్లు సైద్ధాంతికంగా చెప్పిన వాటిని, తమ ఆధ్యాత్మిక యాత్రలో వాస్తవికంగా అనుభూతి చెంది, మాస్టర్ గారితో వారికి కలిగిన అనుభవాలు, వాటిని విశదీకరించడంలో చక్కటి కృషి చేశారు.

ఈ కార్యక్రమానికి మంచి ప్రతిస్పందన వచ్చింది. మనస్సుకు, హృదయానికి మధ్య గల తేడా తమకు మొదటిసారి తెలిసిందని కొందరు అన్నారు, మరికొందరు తమ సాధన పట్ల నిబద్ధతతో చేస్తామని తెలిపారు. మొత్తంగా ఈ సెమినార్ సహజ మార్గ్ వివిధ అంశాలను విపులంగా తెలియచేసిందని అభిప్రాయ పడ్డారు.

## మంగుళూరు, సౌ॥ కర్నాటక

సెప్టెంబర్ 18న మంగుళూరులోని, శ్రీనివాస ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నందు ఒక ఓపెన్‌హౌస్ నిర్వహించారు. సో॥ ప్రసాద్ కృష్ణ నిర్వహించిన అతిథి ఉపన్యాస కార్యక్రమంలో నూట ఇరవై మంది యంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు. "మనస్సు నియంత్రణకై ధ్యానం" అనే అంశాన్ని ఎంచుకున్నారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాల్సిన అవసరాన్ని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవలసిన ఆవశ్యకతను సో॥ కృష్ణ వివరించారు. అందుచేత, వర్తమానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆహ్వానితులందరూ సహజ మార్గ సాధనను ప్రయత్నించ వలసిందిగా కోరారు. వారికి శ్రీ రామ చంద్ర మిషన్ గురించి, పద్ధతి గురించి తెలిపారు. ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ చాలా సంతోషించారు. దాదాపు 16 మంది విద్యార్థులు మిషన్‌లో చేరడానికి ఉత్సుకత చూపించారు.

ఖనాపూర్




బెంగళూరు



శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

# కాంతి కేంద్రం





## సోనేపత్, హర్యా నా

సోనేపత్ ఆశ్రమం, ఫజిల్పూర్ పవర్ హౌస్ వద్ద సోనేపత్-నహల్గఢ్ రోడ్డును ఆనుకుని ఉన్న సెక్టర్ 12, పార్ట్ 4 లో ఉంది. సోనేపత్ రైల్వే స్టేషన్ నుండి 4 కిలోమీటర్ల దూరంలోనూ, బస్ స్టాండ్ నుండి 3 కిలోమీటర్ల దూరంలోనూ ఉంది. క్రొత్త ఢిల్లీ-చండీగఢ్ జాతీయ రహదారి నెం.1, బహల్గఢ్ చౌక్ కేవలం 5 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నాయి. 2003వ సంవత్సరంలో హర్యానా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హుడా), 1140 చదరపు మీటర్ల విస్తీర్ణంగల ప్లాటును అలాట్ చెయ్యడం జరిగింది. ఈ భూమి కొనటానికి అవసరమైన మొత్తం ధనం అంతా కూడా సోనేపత్ కేంద్ర అభ్యాసీలే భరించారు. పూజ్య గురుదేవులు డిసెంబర్ 5, 2003న భూమి పూజ చేసారు.

ఆశ్రమ భవన నిర్మాణం అక్టోబర్ 9, 2005న ప్రారంభించారు. దీనికి పునాది రాయిని, సోనేపత్ కేంద్రంలోని అందరికంటే వయస్సులో చిన్న అభ్యాసి చేత ఈ రాయిని వేయించారు. అక్టోబర్ 2007కి ఆశ్రమ నిర్మాణం పూర్తయింది. సోనేపత్ కేంద్ర అభ్యాసీలు హృదయపూర్వకంగా శరీరంతోనూ, మనసుతోనూ, ధనంతోనూ అన్ని విధాలా సహకరించి వాలంటీర్లుగా పనిచేసి నిర్మాణవ్యయాన్ని చాలావరకూ తగ్గించారు.

ఫిబ్రవరి 2, 2009 బసంత పంచమి నాడు మొట్టమొదట ఇక్కడ సత్సంగ్ జరిగింది. ఫిబ్రవరి 7, 2009న మాస్టర్‌చే ఆశ్రమ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన, "భగవంతుడికి గనుక అసలు మతమే అనేది ఏమైనా ఉందీ అంటే, ఏమైనా చెప్పచ్చూ అంటే, ఆయన ప్రకటం అవ్వాలన్నా, ఆయనను దర్శించాలన్నా, ఒక్కటే - దైవమే ప్రేమ. కాట్టి మనం ప్రేమించటం నేర్చుకుంటే, మనం ఆయనలా తయారవుతాం."

ఆశ్రమ భవనం ఆక్రమించిన స్థల విస్తీర్ణం 4162 చదరపు అడుగులు క్రింద అంతస్తులోనూ, 4027 చదరపు అడుగులు మొదటి అంతస్తులోనూ ఉంది. క్రింద అంతస్తులో రెండు డార్మిటరీలున్నాయి. వాటిలో ఒక్కొక్కదానిలో 100మంది అభ్యాసీలకు వసతి ఉంటుంది. ధ్యానమందిరం మొదటి అంతస్తులో ఉంది, రెండు ప్రక్కల వసారా ఉంది, వేదిక కొంచెం ఎత్తుగా ఉంటుంది. ధ్యానమందిరం యొక్క పై కప్పు నుండి ఒక మంచి అందమైన షాండిలేర్ (అలంకరించిన దీపం) వ్రేలాడుతూ ఉంటుంది. క్రింద అంతస్తులో విశాలమైన కార్యాలయం, అభ్యాసీల శిక్షణా కార్యక్రమాల కోసం కంప్యూటర్, ఒక ప్రొజెక్టరు కూడా ఉన్నాయి.

ప్రతీ ఆదివారం ఉదయం, ప్రతీ బుధవారం సాయంత్రం సత్సంగ్‌లు నిర్వహిస్తారు. మాస్టర్ల జన్మదినాల్లో భండారాలు (ఆధ్యాత్మిక సమావేశాలు) నిర్వహించబడతాయి. మొదటి ఆదివారం నాడు, ప్రతీనెలా కూడా పూర్తి-రోజు కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఆ రోజునే అభ్యాసి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తారు కూడా.

ఆశ్రమ భవనం చుట్టూ మూడు ప్రక్కలా ఖాళీగా ఉంటుంది. ఒక ప్రక్కన శ్రీ రామ శిక్షా సదన్ ఉంది. రెండు పెద్ద గేట్లున్నాయి ఆశ్రమంలోకి ప్రవేశించటానికి, మంచి విశాలమైన రోడ్లతో అనుసంధానమై ఉన్నాయి. అందమైన లాన్లు, పూల మొక్కలు, నీళ్ళ ఫౌంటేన్ ఈ ఆశ్రమ అందాన్ని మరింత పెంపొందిస్తూంటాయి.







**To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**

© 2009 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.